విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ ఆదివారం 20 అక్టోబర్ 2024 పేజీలు : 5 వెల : 2.00


# ముత్యాలమ్మ గుడి ఘటనపై కఠిన చర్యలు




సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం మీద దాడి, విగ్రహ ధ్వంసం సరికాదని దేవాదాయ మంత్రి కొండా సురేఖ అన్నారు.నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. దీనిపై ఎన్ఐఏ విచారణ కొరుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత దేవాదాయ శాఖ తీసుకున్న నిర్ణయాలను సెక్రటేరియెట్?లో మంత్రి కొండా సురేఖ శనివారం మీడియాకు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాల లడ్డూలను టెస్టింగ్‌కు పంపితే యాదగిరి గుట్ట లడ్డూ భేష్ అని రిపోర్ట్ వచ్చిందన్నారు. యాదగిరిగుట్ట ఆలయంలో భక్తులకు కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని తమ దృష్టికి వచ్చిందని, వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. గతంలో గుట్టపై మంచినీరు, టాయిలెట్ల సౌకర్యం లేదని తెలిసి, వాటిని ఏర్పాటు చేశామని తెలిపారు. ఇక భక్తుల కోసం విష్ణు పుష్కరిణి, గిరి ప్రదక్షిణ చేసేందుకు 3 కిలోమీటర్ల మేర రోడ్డు మార్గం నిర్మించామని అన్నారు. ప్రసాదాల కౌంటర్లను పెంచడమే గాక ఆన్ లైన్ లో ప్రసాదాలు ఆర్డర్ చేసుకునే సౌకర్యం కూడా కల్పించామని చెప్పారు. అలాగే యాదగిరిగుట్ట ఆలయ గోపురానికి బంగారు తాపడం చేయించాలని జీవో జారీ చేశామని, ఈ పనులు వచ్చే ఏడాది బ్రహ్మోత్సవాల లోపు పూర్తి కావాలని వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. దీనికోసం ఇప్పటికే 60 కిలోల బంగారం అందుబాటులో ఉంచామని, భక్తులు ఎవరైనా విరాళాలు ఇవ్వాలని అనుకుంటే ఆన్?లైన్ సదుపాయం ద్వారా ఇవ్వొచ్చని సూచించారు. ఇక తిరుపతి లడ్డూ ఘటన తర్వాత రాష్ట్రంలోని అన్ని లడ్డూల శాంపిళ్లను టెస్ట్ చేయించామని, ఎక్కడా కల్తీ లేదని, అన్నీ బాగున్నాయని రిపోర్టులు వచ్చాయని చెప్పారు. భద్రాచలం ఆలయ ఆవరణ స్థలం తక్కువగా ఉన్నదని, దానిని పెంచి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాల అభివృద్ధికి ప్రణాళికలు వేస్తున్నామని, ఆలయాల అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని అన్నారు. గతంలో ఆలయాల కింద దేవుని మాన్యం పేరుతో భూములు ఉండేవని, ప్రస్తుతం వాటిల్లో చాలావరకు అన్యాక్రాంతం అయ్యాయని చెప్పారు. అన్ని గ్రామాల్లో ఆలయ భూములను గుర్తించి వాటిని వెంటనే ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే ఇక ముందు అలాంటి భూములు కబ్జాలకు గురి కాకుండా అందులో సోలార్ ప్లాంట్లు లేదా పామాయిల్ తోటలు ఏర్పాటు చేసి ఆలయాలకు రెవెన్యూ పెంచాలని ఆదేశాలు ఇచ్చినట్లు కొండా సురేఖ తెలిపారు.

# కుల గణన సర్వేలో 60 ప్రశ్నలు




కుల గణనను సమగ్రంగా చేపట్టేందుకు రాష్ట్ర సర్కార్? రెడీ అయింది. నవంబర్? మొదటి వారంలో గణన మొదలుపెట్టాలని సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఈ క్రమంలోనే కులం, ఉప కులం లాంటి వివరాలతోపాటు మొత్తం 60 ప్రశ్నలతో కూడిన ప్రొఫార్మాను రెడీ చేసిన ఆఫీసర్లు.. ఆమోదం కోసం ఫైలును సీఎం రేవంత్? రెడ్డికి పంపించారు. కుల గణన మొదలుపెట్టిన 15 రోజుల్లో పూర్తి చేయాలని డెడ్?లైన్? పెట్టుకున్నారు.రాష్ట్రంలో కులగణనకు సెన్సస్? యాక్ట్? ప్రకారం రీసెర్చ్? మెథడాలజీని తీసుకుంటున్నారు. ఇలా చేస్తే ఎలాంటి న్యాయపరమైన చిక్కులు ఉండవని భావిస్తున్నారు. కర్నాటకలో కాంత రాజ్? కమిషన్? సమగ్ర కుటుంబ సర్వేను ఇదే పద్ధతిలో చేసింది. కోర్టుల్లో ఎలాంటి చిక్కులు రావొద్దంటే ఇలాంటి మెథడాలజీ ప్రకారమే చేయాలని నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి ఇందిరా సహాని కేసు జడ్జిమెంట్?లో సామాజికపరంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు సంబంధించిన న్యాయబద్ధమైన డేటా ఉంటే 50 శాతానికి పైగా రిజర్వేషన్లు వచ్చే అవకాశం కూడా ఉన్నట్లు అధికారులు సీఎంకు నివేదించారు. ఇక కుల గణనలో ప్రతి కుటుంబాన్ని, ప్రతి వ్యక్తి వివరాలను సమగ్రంగా తీసుకోనున్నారు.అన్ని శాఖల నుంచి సిబ్బంది గణనకు ఎంత మంది ఎన్యూమరేటర్లు అవసరం అవుతారు? ఎన్ని టీంలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది? ఏయే ప్రభుత్వ శాఖల నుంచి ఎన్యూమరేటర్లను తీసుకోవాలి? అనే అంశాలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. పంచాయతీ సెక్రటరీలు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ సిబ్బంది. ఏఎన్?ఎంలు, ఇతర ప్రభుత్వ శాఖల్లో ఉన్న సిబ్బందిని పూర్తిస్థాయిలో వినియోగించుకోనున్నారు. మొత్తం 90 వేల మంది అవసరం పడతారని అంచనా వేస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉన్న వివరాలను పరిగణనలోకి తీసుకొని టీంలను, ఎన్యూమరేటర్లను నియమించేందుకు కసరత్తు చేస్తున్నారు. వెయ్యి నుంచి 1500 మంది జనాభాకు ఒక టీంను ఏర్పాటు చేసి, సంబంధిత టీంలో సుమారు 10 మంది ఎన్యూమరేటర్లను నియమించడానికి ప్రయత్నిస్తున్నారు.

## రామగుండం మణుగూరు రైల్వే లైన్?

# భూ సేకరణ స్పీడప్




రామగుండం – మణుగూరు రైల్వే లైన్?భూ సేకరణ పనులు స్పీడప్ చేసేందుకు కేంద్ర రైల్వే శాఖ పలువురు ఆఫీసర్లకు బాధ్యతలు అప్పగిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, కమాన్?పూర్?, మంథని, ముత్తారం (మంథని), భూపాలపల్లి జిల్లాలోని మల్హర్?రావు (తాడిచర్ల), కాపురం, ఘన్?పూర్?, భూపాలపల్లి మండలాల మీదుగా మేడారం నుంచి మణుగూరు వరకు 207.80 కిలోమీటర్ల మేర బ్రాడ్?గేజ్? రైల్వే లైన్?పనులు చేపట్టేలా రైల్వే శాఖ నివేదిక తయారు చేసింది. అయితే రైల్వే లైన్?నిర్మాణానికి భూసేకరణ చేసి రైతులకు ఎంత నష్టపరిహారం ఇవ్వాలనే వివరాలను తెలిపేందుకు రామగుండం, కమాన్?పూర్, రామగిరి, మంథని, ముత్తారం మండలాలకు పెద్దపల్లి జిల్లా అడిషనల్? కలెక్టర్?(రెవెన్యూ)కు, మల్హర్?రావు, కాపురం మండలాలకు కాటారం సబ్?కలెక్టర్?కు, ఘన్?పూర్, భూపాలపల్లి మండలాలకు భూపాలపల్లి ఆర్డీవోకు బాధ్యతలు అప్పగించింది. 2012లో రైల్వే లైన్ కు ప్రతిపాదనలు తయారు చేయగా, ఇందుకు సంబంధించిన భూసేకరణ పనులు నత్తనడకన నడుస్తున్న విషయం తెలిసిందే.

# పోలీసు అమరవీరుల త్యాగాలను మరువద్దు



**–వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..**

**హన్మకొండ అక్టోబర్ 19(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):**శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణాలర్పించి పోలీసు అమరవీరులను ప్రజలు మరువద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే) పురస్కరించుకోని పోలీసులు క్రోవ్వోత్తుల ర్యాలీని నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్తో పాటు పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బందితో పాటు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గోన్నారు. అశోక జంక్షన్ నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము వరకు నిర్వహించిన ఈ ర్యాలీలోని వారు పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని అమర వీరు స్థూపం వద్ద చేరుకోని అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. నక్సలైట్ల చేతుల్లో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు వృధాపోవని, వారి త్యాగాల ద్వారా నేడు ప్రశాంత వాతవరణం నెలకొందని, అలాగే అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేది నుండి 31 తారీఖు వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లుగా పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమములో డిసిపిలు రవీందర్ , అదనపు డిసిపిలు సంజీవ్, సురేష్ కుమార్, రవితో పాటు ఏసిపిలు, ఇన్స్ స్పెక్టర్లు , ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది,పోలీస్ అమర వీరుల కుటుంబం సభ్యులు, జాగృతి కళా బృందం, విద్యార్థులు పాల్గోన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ఇన్‌స్టాలో పరిచయమైన ఓ వ్యక్తి కారణంగా

# ప్రాణాలు తీసుకున్న వివాహిత...



సోషల్ మీడియాలో పిచ్చి పరిచయాలు.. ఆపై పిచ్చి స్నేహాలు ప్రాణాలు మీదకు తెస్తున్నాయి. తాజాగా ఏపీలో వివాహిత ఇన్‌స్టాలో పరిచయమైన ఓ వ్యక్తి కారణంగా ప్రాణాలు తీసుకుంది.తూర్పుగోదావరి జిల్లా చక్రద్వారబంధం గ్రామానికి చెందిన ఓ వివాహిత ఇన్‌స్టా వినియోగించేది. అందులో ఆమెకు ఓ వ్యక్తి పరిచయమయ్యాడు. ఆపై వారిద్దరూ మధ్య చాలా చాటింగ్ నడిచింది. ఈ సమయంలో వివాహితను ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేశాడు సదరు వ్యక్తి. దీంతో ఆమె తన వద్ద ఉన్న విలువైన బంగారు నగలు, నాలుగు లక్షల నగదు ఇచ్చింది. ఆపై బంగారు ఆభరణాలు విషయమై ఇంట్లో వాళ్లు ప్రశ్నించడంతో కలహాలు మొదలయ్యాయి. దీంతో ఆ వివాహిత పుట్టింటికి వచ్చి ఉరేసుకుని తనువు చాలించింది. మృతురాలికి ఒక పాప ఉన్నట్లు తెలిసింది.మృతురాలి తమ్ముడు ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇన్‌స్టాలో పరిచయం అయిన వ్యక్తి విశాఖపట్నం చెందినవాడిగా గుర్తించారు. నిందితుడ్ని పట్టుకునేందుకు ప్రత్యేక టీమ్స్‌ను రంగంలోకి దించారు. నిందితుడు గతంలో ఇంకా ఎవరైనా మోసం చేశాడా అన్న కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు. ఇన్‌స్టాలో.. మహిళలను పరిచయం చేసుకుని.. ఈ విధంగా కొందరు మోసాలకు పాల్పడుతున్నారని.. వనితలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. పరిచయం లేని వ్యక్తుల పంపే రిక్వెస్టులు యాక్సెప్ట్ చేయవద్దని చెబుతున్నారు.

## జర్నలిస్టు నిట్ట సుదర్శన్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 19 ( మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు మండలం కేంద్ర పరిధిలోని గురువారం రాత్రి జగదంబా పాన్ సెంటర్ వద్ద .రిపోర్టర్ సుదర్శన్ పై ఏడుగురు వ్యక్తులు పైశాచికంగా బీరు బాటిల్ తో దాడి చేయగా .స్పృహ తప్పి పడిపోయి నాడు చుట్టుపక్కల వారు వచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ గారు .సంఘటన స్థలానికి .చేరుకొని దాడి చేసిన ఏడుగురు తో పాటు వారికి సహకరించిన ఇద్దరిని కూడా అదుపులోకి తీసుకొని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగింది .వారిని కఠినంగా శిక్షించాలని లేని పక్షంలో జిల్లా ఎస్పీని కలుస్తామని జర్నలిస్టులపై దాడులను. అరికట్టాలని లేని పక్షంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుడుతామని. జర్నలిస్టుల సంఘం పోరం అధ్యక్షులు కొప్పుల రమేష్ డిమాండ్ చేసినారు

## సుజాతనగర్ మండల కేంద్రంలో వెంటనే బస్ షెల్టర్ నిర్మించాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 19 (మన వార్త ప్రతినిధి )** సుజాతనగర్ మండల కేంద్రం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది" గత నియోజకవర్గం అయినప్పటికీ ఇప్పుడు మండల కేంద్రంగా ఉన్నప్పటికీ స్థానిక ప్రజలతో పాటు చుట్టుపక్కల నుండి వస్తున్న ప్రజానీకం కేంద్రంలో మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు" గతంలో సెంటర్లో బస్ షెల్టర్ ఉండేది అది ఇప్పుడు కనిపించకుండా పోయింది అది ఎక్కడ ఉన్నదో అధికారులే తెలపాలి" ఇప్పుడున్న పరిస్థితుల్లో తప్పకుండా ప్రయాణికులకు బస్సు షెల్టర్ అవసరం దాన్ని వెంటనే నిర్మించాలి" సుజాతనగర్ మండలం 20 గ్రామపంచాయతీల సమూహం అవే కాకుండా చుట్టుపక్క వేరే మండలాల ప్రజలు కూడా సుజాతనగర్ కేంద్రానికి తమ అవసరాల నిమిత్తం రావడం వలన నిరంతరం రద్దీగా ఉంటున్నది" పురుషులకు ఇబ్బంది లేకున్నా సరే మహిళలు మాత్రం పబ్లిక్ టాయిలెట్స్ లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు "వారి ఆత్మ గౌరవాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలి" పబ్లిక్ టాయిలెట్స్ కోసం గతంలో పలుమార్లు సంబంధిత అధికారులకు సమస్యలు విన్నవించడం జరిగింది" మంజూరు అయినవి కట్టిస్తాం అంటున్నారు గానీ వాటి ఊసే లేదు" సంబంధిత పాలకవర్గం మరియు అధికారులు స్పందించకపోతే మాదిగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఉద్యమం చేపడతాం.ఇట్టి విషయంపై మండలంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు స్పందించాలని కోరుతున్నాను" ఇది మన సమస్య మనందరి సమస్య

## మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిని కలిసిన ఆర్యవైశ్య నాయకులు



**గజ్వేల్ అక్టోబర్ 19(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిని శనివారం ఆర్యవైశ్య నాయకులు, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల హరినాథ్, మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా సముద్రాల హరినాథ్ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి రావలసిందిగా ఆహ్వాన పత్రికను గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డికి అందజేయడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, రేణికుంట బాల మహేష్, బల్లి శ్రీనివాస్, బల్లి శ్రీధర్, అమర రాము, ఉప్పల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## అక్కారం గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరిక



**-కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం ం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి..**

**గజ్వేల్ అక్టోబర్ 19(మన వార్త ప్రతినిధి జీ మురళి)** అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు శనివారం గజ్వేల్ మండలం అక్కారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కటకం రాజు, బుడిగ ఎల్లయ్య, డప్పు ప్రశాంత్, బుడిగే లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి అక్కరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజు, నాయకులు రామా గౌడ్, మాజీ ఎంపీటీసీ కవిత రాజు, యాదగిరి, రాజు హనుమంత్, రమేష్, పోచయ్య, ప్రసాద్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

## ఆదాబ్ పత్రిక విలేకరిపై జరిగిన దాడిని ఖండించిన
# జర్నలిస్ట్ మీడియా యూనియన్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 19 (మన వార్త ప్రతినిధి)**ఆదాబ్ పత్రిక విలేకరిపై జరిగిన దాడిని ఖండించిన జర్నలిస్ట్ మీడియా యూనియన్ .ఈ సమావేశంలో ఏదైతే నీటా సుదర్శన్ జర్నలిస్ట్ పై జరిగిన దాడిని భద్రాద్రి జిల్లా కొత్తగూడెం సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ గారిని కలిసి సమస్యను వినతిపత్రం రూపంలో అందజేయడం జరిగింది భవిష్యత్తులో ఇలాంటి మారణ హోమాలు భౌతిక దాడులు జరగకుండా చూడాలని వివరించడం జరిగింది దానికి ఎస్పీ గారు సానుకూలంగా స్పందించి మీకు ఏవైతే సమస్యలు ఉన్నాయో వారందరూ తాగిన ప్రాంతీయ పోలీస్ స్టేషన్ అధికారికి తెలియజేస్తే అట్టి సమస్యను పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు ఈ యొక్క సమావేశంలో. కొప్పుల రమేష్ కురి మెల్ల శంకర్. దాసరి సాంబయ్య జక్కుల . ఫాల్గుణ లావుడియా. కిషన్ లాల్ తదితర పత్రికేయులు పాల్గొన్నారు...

## మిడ్జిల్ భూ అక్రమాలపై విచారణ చేయండి



**-జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి లేఖ**

**జడ్చర్ల (మిడ్జిల్), అక్టోబర్ 19:** మిడ్జిల్ మండలంలో జీపీ ప్లాట్లుగా వేసి విక్రయించిన భూమిని మళ్లీ వ్యవసాయ భూమిగా చూపించి రిజిష్టర్ చేసిన వ్యవహారంపై దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు ఒక లేఖను రాసారు. మిడ్జిల్ మండలంలో 2007 లో ప్లాట్లుగా వేసి విక్రయించిన భూమిని ఇటీవల వ్యవసాయ భూమిగా చూపిస్తూ మళ్లీ రిజిష్టర్ చేసారంటూ మీడియాలో వచ్చిన కథనాలపై స్పందించిన అనిరుధ్ రెడ్డి ఈ విషయంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ను కోరారు.

# పేదల పెన్నిధి వెలిచాల జగపతిరావు



**కరీంనగర్ అక్టోబర్ 19 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** పేదల పెన్నిధిగా సీనియర్ కాంగ్రెస్ నేత దివంగత వెలిచాల జగపతిరావు చిరస్థాయిలో నిలిచిపోయారని కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, వెలిచాల రాజేందర్ రావు యువసేన ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రముఖ తెలంగాణ ఉద్యమ కారులు, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే దివంగత వెలిచాల జగపతిరావు రెండో వర్ధంతిని శనివారం కరీంనగర్ లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్పొరేటర్లు, రాజేందర్ రావు యువసేన ప్రతినిధులు జగపతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేతలు, కాంగ్రెస్ కార్పొరేటర్లు మాట్లాడుతూ జగపతిరావు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, మార్క్ ఫెడ్ చైర్మన్ గా అత్యుత్తమ సేవలందించి మంచి పేరు సంపాదించారని పేర్కొన్నారు. నిరంతరం పేదల కోసం పరితపించిన మహా నేత జగపతిరావు అని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని తెలిపారు. రాష్ట్రంలోనే కరీంనగర్ నియోజకవర్గాన్ని అత్యుత్తమంగా అభివృద్ధిలో తీర్చిదిద్దారని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో కరెంటు వెలుగుల కోసం పరితపించిన మహనీయులు జగపతిరావు అని కొనియాడారు. పట్టుదలతో అప్పటి ప్రభుత్వాన్ని ఒప్పించి కరీంనగర్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. యువత ఆశాజ్యోతి గా నిలిచి అనేకమందికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించారని,కాశెట్టి లావణ్య శ్రీనివాస్, గంట కళ్యాణి శ్రీనివాస్, ఆకుల పద్మ ప్రకాష్, ఆకుల నర్మదా నర్సయ్య, చాడగొండ బుచ్చిరెడ్డి, పిట్టల వినోద శ్రీనివాస్, నేతికుంట యాదయ్య, మెండి శ్రీలత చంద్రశేఖర్, కోటగిరి భూమా గౌడ్, హర్ష కిరన్మాయి మల్లేశం, కాంగ్రెస్ నాయకులు నడిపెల్లి అశోక్ రావు, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, రోళ్ల సతీష్, వెలిచాల రాజేందర్ రావు యువ సేన ప్రతినిధులు గుర్రాల రాజేశ్వర్ రెడ్డి, కొండ పరశురామ్ గౌడ్, గుమ్మడి రమేష్, తడకపల్లి రవీందర్, గొట్టిముక్కల బ్రహ్మచారి, సంకినేని రానప్రతాప్, కందుల సాగర్, తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు అనర్హులకు దక్కకుండా చూడండి



-డబుల్ బెడ్రూం తరహా అవినీతి జరక్కుండా నిఘా పెట్టండి..

-మహిళా సమాఖ్యల ప్రతినిధులకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆదేశం...

-వచ్చే ఏడాది ప్రతి మహిళకు చీరలను పంపిణీ చేస్తామని ప్రకటన..

**జడ్చర్ల, అక్టోబర్ 19:** గ్రామాల్లో అనర్హులైన ఏ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళు మంజూరు కాకుండా మహిళా సమాఖ్యలు, మహిళా సంఘాల సభ్యులు చూసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. డబుల్ బెడ్రూం ఇండ్ల తరహాలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో ఎక్కడా అవినీతి జరగకుండా నిఘా పెట్టాల్సిన బాధ్యత కూడా మహిళా సంఘాలదేనని చెప్పారు. తన నియోజకవర్గంలోని ప్రతి మహిళకు వచ్చే ఏడాది చీరలను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన జడ్చర్ల నియోజకవర్గ స్థాయి మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు, ఐకేపీ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అనిరుధ్ రెడ్డి మాట్లాడారు. తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న గ్రామ, వార్డు కమిటీల్లో మహిళా సంఘాలకు చెందిన సభ్యులను కూడా సభ్యులుగా నియమించిన విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపులో అవినీతి జరిగిందని, ఒక ఇంటి కోసం రూ. 2 లక్షల దాకా బీఆర్ఎస్ నేతలు వసూలు చేసి, ఎలాంటి అలాట్మెంట్లు లేకుండానే అనర్హులను కూడా తీసుకెళ్లి ఆ ఇళ్లలో పెట్టారని, ప్రస్తుతం అలాంటి వారిని ఆ ఇండ్ల నుంచి తొలగించడం కష్టమౌతోందని తెలిపారు. అయితే ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అలాంటి అవకతవకలు, అక్రమాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మహిళా సంఘాలదేనని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు పూర్తిగా అర్హులకే అందాలని ఒక్క ఇల్లు కూడా అనర్హులకు ఇవ్వడానికి వీల్లేదని అన్నారు. ఈ విషయంలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అనిరుధ్ రెడ్డి సూచించారు. తన వ్యక్తిగత ఫోన్ నెంబర్ ను కూడా మహిళా సంఘాల వారికి ఆయన అందించారు. కాగా మహిళలు అంటే తనకు ఎంతో గౌరవం అని అందుకే వచ్చే సంక్రాంతి లేదా ఉగాదికి నియోజకవర్గంలోని మహిళలు అందరికీ తాను చీరలు ఇవ్వాలని నిర్ణయించానని వెల్లడించారు.

# విద్యార్థులు మంచి లక్ష్యాలను ఎంచుకోండి



**- మహబూబ్ నగర్ నియోజకవర్గం లో విద్యకు స్వర్ణయుగం..**

**- రాబోయే 10 సంవత్సరాల్లో 20 వేల మంది నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణ తరగతులను నిర్వహిస్తాం..**

మహబూబ్ నగర్ పాలమూరు విశ్వవిద్యాలయం ఆవరణలో ఇంజనీరింగ్ మరియు లా కళాశాల నిర్మాణం జరుగుతుంది.విద్యార్థులు మంచి లక్ష్యాలు ఎంచుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు ఆకాంక్షించారు. ఈ రోజు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో , పూర్వపు విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరుపేద (34) మరియు మెరిట్ (32) సాధించిన మొత్తం 66 మంది విద్యార్థులను ప్రోత్సహించడం కోసం సుమారు ?4,55,000 రూపాయల స్కాలర్ షిప్ లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి ప్రతిరోజూ ఏ వార్త చూసిన హెడ్ లైన్ విద్య పైన కనిపిస్తుంది అని ఆయన చెప్పారు. గత పది సంవత్సరాలుగా విద్య, వైద్యం విషయం లో పూర్తిగా వెనక పడ్డామని అసెంబ్లీ లో గణాంకాలతో సహా వివరించానని ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ లో ఉండే స్కిల్ యూనివర్సిటీ కి అనుబంధంగా ప్రతి జిల్లా లో ఒక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఉంటుందని, అందుకు 500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నామని, కార్పస్ ఫండ్ కు 100 కోట్ల రూపాయలు ఆదాని గ్రూప్ అందజేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. స్కిల్స్ కలిగి ఉంటే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయని, లక్షలమంది పనిచేస్తున్న గొప్ప గొప్ప సంస్థల లో మీరు కూడా ఉపాధి అవకాశాలు మెరుగు నేర్చుకోవడానికి, స్కిల్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. గత ప్రభుత్వం చేసిన అప్పు 7 లక్షల కోట్ల రూపాయల కు వడ్డీలు కట్టుకుంటూ, అభివృద్ధి లో , సంక్షేమం లో ముందుకు సాగుతున్నామని, అలాగే ఎక్కాడ అయితే పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయో, వాటిని అప్ గ్రేడ్ చేస్తూ ఇంజనీరింగ్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నామని, ఐటిఐ కళాశాల లో అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు ప్రారంభించడం జరుగుతుందని, పాలమూరు విశ్వవిద్యాలయం లో ఇంజనీరింగ్ కాలేజ్ మరియు న్యాయ (లా) కళాశాల నిర్మాణం జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు.

## అడ్డాకుల మండలం విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుకుందాం



– పీటీఎం సమావేశంలో తల్లిదండ్రులకు పొన్నకల్ హెచ్ఎం ఎన్ వెంకటేష్ సూచన


శనివారం, పొన్నకల్: తల్లిదండ్రులు మన పిల్లలను, విద్యార్థులను సమాజంలో బాధ్యతాయుతమైన ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి గురువులతోపాటు మీరు కూడా కృషి చేయాలని అప్పుడే పిల్లలు తప్పటడుగులు వేయకుండా సరైన దారిలో పయనిస్తారని, విద్యార్థులు చక్కగా చదువు నేర్చుకోవడానికి బాటలు పడతాయని ప్రాథమిక పాఠశాల పొన్నకల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎన్ వెంకటేష్ అన్నారు. శనివారం నాడు పాఠశాల ఆవరణలో నిర్వహించిన తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడుతూ క్రమం తప్పకుండా పిల్లలను పాఠశాలలకు పంపాలని, సోమవారం నుండి జరిగే పరీక్షలకు సన్నద్ధం చేయాలని, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచుకొని ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దుకుందామని కోరారు. ఈ సమావేశంలో బాగా చదివిన విద్యార్థులను అభినందిస్తూ ఇద్దరు విద్యార్థులకు ఒక్కొక్కరికి 116 రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. పాఠశాల తల్లిదండ్రుల సమావేశానికి క్రమం తప్పకుండా హాజరవుతున్న బెస్ట్ పేరెంట్ చంద్రకళ గారిని మరియు పాఠశాలకు నూతనంగా బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు జాకీర్ పాషా, దొరబాబు గార్లను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల ప్రగతి ప్రదర్శనలో విద్యార్థులు చదివిన పాఠ్యాంశాలు, నోటికి చెప్పిన 20 ఎక్కాలు, ఇంగ్లీష్ పద్యాలు తదితర వాటిని చూసి తల్లిదండ్రులు విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సమావేశంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ మన్నెంకొండ, పేరెంట్స్ కొండయ్య,కృష్ణయ్య, చిన్న రాములు, కతాల్,రాములు,చంద్రమ్మ, అమృతమ్మ, వెంకటేశ్వర రెడ్డ, చాంద్ పాషా లతోపాటు 48 మంది తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు డి జనార్ధన్,జాకీర్ బాషా, దొరబాబు,స్వాతి,రవి నాయక్, అంగన్వాడి టీచర్లు సరిత,అమ్రిన్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజవర్గం చిన్న చింతకుంట మండల అమ్మ పూర్



పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం అమ్మాపురం గ్రామం ఈరోజు స్వామివారి హుండీ లెక్కింపు చేయగా 3,18,276 వచ్చిందని ఆలయ ఇఓ సి మదనేశ్వర్ రెడ్డి మరియు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపినారు పాల్గొన్నవారు ధర్మకర్తల మండల చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి సభ్యులు భాస్కరాచారి కమలాకర్ శ్రీధర్ రెడ్డి వి గోపాల కురుమూర్తి వెంకటేశ్వర రెడ్డి ప్రతాప్ రెడ్డి భక్తులు ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు

## 2027 లో జమిలి ఎన్నికల దిశగా కేంద్రం అడుగులు



**అక్టోబర్ 19 ( మన వార్త ప్రతినిధి)**
2027లో జమిలీ ఎన్నికల దిశగా కేంద్రం అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. జమిలీ ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు అయింది.పూర్తిస్థాయి పరిశీలన అనంతరం కేంద్రానికి నివేదిక ఇచ్చిన కోవింద్ కమిటీ%ా% జమీలీపై ముందుకు వెళ్తోంది. జమిలీ ఎన్నికలు జరగాలంటే రాజ్యాంగంలో 5 ఆర్టికల్స్‌ను (83,85,172,174,356) సవరించాలని సూచనలు చేశారు.బిల్లు పాస్ అవ్వాలంటే లోక్‌సభ, రాజ్యసభల్లో 67% శాతం సభ్యుల మద్దతులో పాటు 14 రాష్ట్రాల అసెంబ్లీల సపోర్ట్ తప్పనిసరి అంటూ కమిటీ వెల్లడించడం జరిగింది.దీంతో..వచ్చే శీతాకాల సమావేశాల్లో పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. 2027లో ఉత్తర్‌ప్రదేశ్ ఎన్నికలతో పాటు దేశమంతా ఎన్నికలు నిర్వహించే ఛాన్స్ సమాచారం అందుతోంది. ఈ ఎన్నికలు జరిగిన 100 రోజుల తర్వాత మున్సిపల్, గ్రామ పంచాయతీల ఎన్నికలు నిర్వహించేలా ఛాన్స్ ఉంది.

## రిలే నిరాహార దీక్ష రెండవ రోజు తాజా మాజీ సర్పంచ్‌లు




**చందుర్తి. అక్టోబర్ 19 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
తాజా మాజీ సర్పంచులు జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో,సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని రిలే నిరాహారదీక్షలు షెడ్యూల్ ప్రకారం రెండవ రోజు జిల్లా కమిటీ మరియు చందుర్తి మండలం, కోనరావుపేట మండలం సర్పంచులందరూ రిలే నిరాహారదీక్షలో కూర్చోవడం జరిగింది.ఈ సందర్భంగా చందుర్తి తాజా మాజీ సర్పంచ్ సిరికొండ శ్రీనివాస్ ప్రేమ లత మాట్లాడుతూ,మా దీక్షకు మద్దతుగా కొనరావుపేట మండల్ మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్ , సిపిఎం పార్టీ జిల్లా అధ్యక్షులు మోషేపు రమేష్, మరియు సామాజిక ఉద్యమకారులు మా దీక్షకు మద్దతు తెలపడం జరిగింది. వారందరికీ తాజా మాజీ సర్పంచ్ల జేఏసీ కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు గణపతి శివ జ్యోతి, కోశాధికారి వన్నమనేని వేణుగోపాలరావు, జిల్లా కార్యదర్శి పడిగల రవీందర్, చల్ల నారాయణ, కోల నరసయ్య, తాడేపల్లి ఎల్లయ్య, బూర్గుల నందయ్య, మరియు చందుర్తి, కోనరావుపేట మండల సర్పంచులు పాల్గొనడం జరిగింది

## చందుర్తిలో ప్రారంభానికి నోచుకుని సులబ్ కాంప్లెక్స్ సేవలు



**చందుర్తి అక్టోబర్ 19 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి చందుర్తి మండల కేంద్రంలో ప్రజా మరుగుదొడ్లను నిర్మించారు. అవి నిర్మాణం జరిగి ఏండ్లు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోలేదు. మండల కేంద్రానికి ప్రజలు నిత్యం వేలాదిగా ప్రజలు వస్తు పోతుంటారు. అదేవిధంగా ప్రధాన కార్యాలయాలు మండల పరిషత్, తహసిల్దార్, పోలీస్ స్టేషన్, బ్యాంకులు, వ్యవసాయ శాఖ, మీసేవా, ప్రధాన కార్యాలయాలన్నీ ఆ ప్రాంతంలోనే ఉన్నాయి. దీంతో నిత్యం ప్రజలు భారీగా వస్తూ పోతుంటారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా మండల కేంద్రంలోని మొదటిసారిగా ప్రజా మరుగుదొడ్లను నిర్మించారు. కానీ వాటిని ప్రారంభించకపోవడంతో మహిళలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా నిర్మించిన భవనాలు వాడుకంలోకి లేకపోతే శిధిలవస్థకు చేరుకునే అవకాశం ఉంటుంది. వీటిని ప్రారంభించడానికి అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారోనని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కల్పించుకొని ప్రజా మరుగుదొడ్లను అందుబాటులోకి తేవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## మైక్రో ఫైనాన్స్ లోన్ రికవరీ లో వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు జిల్లా కలెక్టర్



**వేములవాడ, అక్టోబర్ 19 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలకు విరుద్ధంగా జిల్లాలో మైక్రో ఫైనాన్స్ లోన్ రికవరీ లో వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మైక్రో ఫైనాన్స్ కంపెనీలను హెచ్చరిస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో మైక్రో ఫైనాన్స్ కంపెనీ వారు, వడ్డీ వ్యాపారులు , లోన్ యాప్ సంబంధిత వర్గాలు కిస్తిల చెల్లింపులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాల్సి ఉంటుందని, లోన్ రికవరీ కోసం వేధింపులకు గురి చేయడం, ఇంటి దగ్గరికి వెళ్లి అవమానించడం, ఇష్ట రాజ్యాంగ వ్యవహరించడం లాంటివి మానివేయాలని లేనిపక్షంలో చట్ట ప్రకారం పోలీస్ కేసులు,కఠిన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.మైక్రో ఫైనాన్స్ వాళ్ళు డబ్బులు చెల్లించాలని వేధిస్తే బాధితులు నేరుగా తనను కలవాలని, వేధింపు దారుల నుంచి రక్షణ కల్పిస్తామని, అప్పుల బాధతో ఆత్మహత్యలకు పాల్పడటం సరైన నిర్ణయం కాదని, మీపై ఆధారపడి ఉన్న కుటుంబం ఏమైపోతుందో ఆలోచించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కట్టమైసమ్మ ని దర్శించుకున్న గౌడ సంఘం మహిళలు



**గజ్వేల్ అక్టోబర్ 19(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం మార్కుక్ పాములపర్తి గ్రామాల మధ్య చెరువు కట్టమీద ఉన్న శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహం పునః ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ గ్రామస్థులు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చిరు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు శనివారం గ్రామ గౌడ సంఘం మహిళలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం ప్రధాన అర్చకులు అప్పల మాధవ శర్మ బృందం కార్తీక్ శర్మ శశిపంతులు గ్రామ ప్రజలకు తీర్థ ప్రసాదం అందజేశారు

## గ్యార్వి ఉత్సవంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 19 (మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ 2వార్డులో నయీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్వి షరీఫ్ ముభారక్ ఉత్సవాల్లో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, నయీమ్ ఖురేషి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యార్వి షరీఫ్ పండుగను ముస్లింలు హిందువులు మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకుంటారని అన్నారు. ఎంతో పవిత్రంగా కొలిచే గ్యార్వి షరీఫ్ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఐక్యమత్యంగా శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. భారతదేశంలో అన్ని కులాలకు అన్ని మతాలకు చోటు ఉందని అందరం కలిసి ఐకమత్యంగా అన్ని పండుగలను సంతోషాలతో వేడుక జరుపుకుందామని అన్నారు. ఈ భూమి మీద ఎవరు శాశ్వతం కాదని ఎవరి నమ్మకం వారిదని అందరి దేవుళ్ళను గౌరవించాలని ఈ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, కౌన్సిలర్ లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, సిపిఐ నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్ మైనారిటీ నాయకులు జానీ భాయ్, దావూద్, అక్బర్ భాయ్, కాంగ్రెస్ నాయకులు హరిసింగ్, దొమ్మేటి రవికాంత్.బొబ్బల వెంకట్ ,తదితరులు పాల్గొన్నారు.

## సనాతన హిందూ ధర్మాన్ని రక్షించాలి వేములవాడ వి హెచ్ పి నేతల డిమాండ్



**వేములవాడ అక్టోబర్ 19 (మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
తెలంగాణ రాష్ట్రంలో గత 15 రోజుల నుంచి హిందూ దేవి- దేవతల ఆలయాలను పై మరియు పండగల పై తీవ్రవాదులు దాడులు చేయడం వల్ల హిందూ మనోభావాలు దెబ్బతింటున్నాయి కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మతోన్మాదులపై చట్టరీత్యా చర్యలు తీసుకుని హిందువుల ఆలయాలను ,సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని డిప్యూటీ తాసిల్దార్ కు విశ్వ హిందూ పరిషత్ వేములవాడ తరపు న వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గడప కిషోర్ రావు, నాగుల రాములు గౌడ్ గౌరీశెట్టి శ్రీనివాస్,హరీష్, కొమురవెల్లి వికాస్,ఆడేపు శ్రీనివాస్,రాజేందర్ ఆందస్ శ్రీనివాస్,నాంపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## దుకాణాలను వారం రోజుల్లో అప్పజెప్పాలని బిఆర్ఎస్ హెచ్చరిక




**జహీరాబాద్, అక్టోబర్ 19 ( మన వార్త):** జహీరాబాద్ పురపాలక సంఘం సమీకృత భావన సముదాయ దుకాణాలను వ్యాపారులకు వారం రోజుల్లో అప్పజెప్పక పోతే పురపాలక సంఘం కార్యాలయాన్ని ముట్టడిస్తామని జహీరాబాద్ బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. దుకాణాలను వ్యాపారులకు అప్పగించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తూ, వెంటనే లబ్ధిదారులకు దుకాణాల తాళాలను అందజేయాలని మున్సిపల్ మేనేజర్ కు వినతి పత్రం ఇచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం జహీరాబాద్ పట్టణంలో 11 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో నిర్మించిన సమీకృత సముదాయ భవనాన్ని అప్పటి మంత్రి తన్నీరు హరీష్ రావు 2022 డిసెంబర్ 27 న స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అట్టి భవన సముదాయంలో మొత్తం 67 దుకాణాలు కలవు. లక్షల రూపాలను డిపాజిట్ లు తీసుకొని 2023 ఫిబ్రవరి 8 న, 53 దుకాణాలను వేలం ద్వారా వ్యాపారస్తులకు కేటాయించారు. 2024 ఫిబ్రవరి 23 న, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పురపాలక సంఘం సమీక్షా సమావేశంలో కలెక్టర్ సమక్షంలో దుకాణాల తాళాలను కాంట్రాక్టర్ నుండి పురపాలక సంఘం కమీషనర్ కు అందించారు. మున్సిపల్ అధికారులు ఇప్పడి వరకు దుకాణాలను వినియోగంలోకి తీసుకరాక పోగా, అటు లబ్ధిదారులకు, ఇటు మున్సిపల్ ఆదాయానికి దాదాపు నెలకు 6 లక్షల రూపాయలు గండి పడుతుందని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. సాక్షాత్తు మంత్రి ఆదేశాలు ఇచ్చిన భేఖాతరు చేయడం సరికాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు నామ రవికిరణ్ గుప్త, బిఆర్ఎస్ ఎస్సీసెల్ నియోజవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజి కౌన్సిలర్ తంజిమ్, పార్టీ మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, మహిళా పట్టణ అధ్యక్షురాలు మంజుల, మాజి కౌన్సిలర్ అబ్దుల్లా, నాయకులు కలీమ్, సత్యం ముదిరాజ్ , శివప్ప, ఇబ్రహీం, శ్రీకాంత్ కనుకుంట్ల, దీపక్ అప్పీ, ఫాహీం, రాజు, సమి, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి



**–జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ది ఇందిర**
మహబూబ్నగర్: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి ఇందిర సూచించారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు శనివారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయంలో ప్యారా లీగల్ వాలంటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెలవారి కార్యక్రమాలు, సదస్సుల నిర్వహణ పై చర్చించారు. అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ల నిర్వహణ తీరు, న్యాయ సహాయం, లోక్ అదాలత్ వంటి అంశాలపై సూచనలు చేశారు. బాల్యవివాహాల నిర్మూలనకు బాధ్యతగా కృషి చేయాలని అన్నారు. బాల్యవివాహాల కారణంగా భవిష్యత్తు ఎలాంటి ఇబ్బందుల్లో పడుతుందో ప్రజలకు తెలియజేయాలని సూచించారు. చట్టం ప్రకారం నడుచుకునేలా ప్రజలకు చట్టాలపై అవగాహన పెంపొందింపజేయాలని అన్నారు. న్యాయ సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ తో ముద్రించిన స్టిక్కర్లను ఆయా ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజలకు తెలిసేలా అతికించాలని అన్నారు. ఈ సమావేశంలో లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు, పారా లీగల్ వాలంటరీలు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేకి రేవంత్ ప్రభుత్వం..



**–వానాకాలం రైతుబంధు వేయలేమన్న వ్యాఖ్యలపై నిరసన....**

**–గజ్వేల్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం...**

**గజ్వేల్ అక్టోబర్ 19(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
వానాకాలం రైతుభరోసా వేయడం సాధ్యం కాదని మాట్లాడిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వ్యాఖ్యలకు నిరసనగా గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో %ఎతీం% పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు గడిచిపోతున్నా మ్యానిఫెస్టోలో చెప్పిన ఏ పథకాన్ని సరైన రీతిలో ఆమలు చేయడం లేదన్నారు. రైతును అప్పుల ఊభిలోంచి బయటకు తీసుకువచ్చి రాజును చేయాలనే సంకల్పంతో ప్రవేశపెట్టిన రైతుబంధు పథకానికి మేము అధికారంలోకి వస్తే రైతు భరోసా పేరుతో ప్రతీ పంట కాలానికి 7500రూపాయలు సంవత్సరానికి 15వేల రూపాయలు ఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ ఇచ్చిన 5వేల రూపాయలను కూడా ఇవ్వమని చెప్పడం రైతులను మోసం చేయడమే అన్నారు. డిసెంబర్ 9 తారీకు అధికారంలోకి వచ్చిన వెంటనే ఆమలు చేస్తామని చెప్పిన ఋణ మాఫీ సగంలోనే ఆగిపోయిందని అన్నారు. కౌలు రైతులకు కూడా రైతుభరోసా ఇస్తామని.ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దిన్, ఎంపీటీసీల ఫోరమ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, మాజీ జడ్పీటీసీ పంగ మల్లేశం, %ఎతీం% పార్టీ మండల అధ్యక్షులు బెండె మధు, కృష్ణా గౌడ్, నాయకులు బయ్యారం శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, బొగ్గుల చందు, గుంటుకు రాజు, రఘపతి రెడ్డి, బొల్లారం ఎల్లయ్య, కనకయ్య, రమేష్, అహ్మద్, ఉమర్, సంతోష్ రెడ్డి, బీరప్ప, కల్యాంకర్ శ్రీనివాస్, నరేష్, హన్మంత్ రెడ్డి, మాధవ రెడ్డి, అమర్ తదితరులు పాల్గొన్నారు

## కట్టమైసమ్మ ని దర్శించుకున్న గౌడ సంఘం మహిళలు



**గజ్వేల్ అక్టోబర్ 19(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం మార్కుక్ పాములపర్తి గ్రామాల మధ్య చెరువు కట్టమీద ఉన్న శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహం పునః ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ గ్రామస్థులు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చిరు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు శనివారం గ్రామ గౌడ సంఘం మహిళలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం ప్రధాన అర్చకులు అప్పల మాధవ శర్మ బృందం కార్తీక్ శర్మ శశిపంతులు గ్రామ ప్రజలకు తీర్థ ప్రసాదం అందజేశారు

## ఏబీవీపీ ఆధ్వర్యంలో గజ్వేల్ లో ర్యాలీ



**గజ్వేల్ అక్టోబర్ 19,, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గత మూడేళ్లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలంటూ అఖిల భారత విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్ వివేక్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో శనివారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని బసవేశ్వర విగ్రహం నుండి వివేకానంద చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు వెంటనే పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు.గత మూడేళ్లుగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల ఇవ్వకపోవడంతో తాము తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయని పక్షంలో తమ చదువులు మధ్యంతరంగానే ఆగిపోయే పరిస్థితులు నెలకొన్నట్లు వారు వెల్లడించారు. ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే స్పందించి ఫీజు రియంబర్స్మెంట్స్ను, స్కాలర్షిప్ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మహేందర్, నవీన్, చందు, ప్రదీప్, రమాకాంత్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు. కాగా అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించడంతో గజ్వేల్ సిఐ సైదా ర్యాలీని మధ్యలోనే అడ్డుకున్నారు.

## మహిళలు ఆర్థిక,రాజకీయ రంగాల్లో ఎదగాలి



**హసన్ పర్తి అక్టోబర్ 19(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** మహిళలు ఆర్థిక, రాజకీయ రంగాలలో ఎదగాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డిఆర్ డిఓ నాగపద్మజ అన్నారు.శనివారం హసన్ పర్తి మండల కేంద్రంలోని సంస్కృతీ విహార్ లో కాకతీయ జిల్లా మహిళా సమాఖ్య 9వ వార్షికోత్సవ మహాసభ జరిగింది. జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రజిత అధ్యక్షత సమావేశం జరిగింది.ఈ సందర్భంగా డిఆర్ డిఓ నాగపద్మజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ప్రతీ మహిళా ఆర్థిక పరిపుష్టిని సాధించాలని తెలిపారు. ప్రతి మహిళా వ్యాపార రంగంలో రాణించాలని కోరారు. వృత్తిలో నైపుణ్యత కనబర్చిన సిబ్బందికి డిఆర్ డిఓ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ సమావేశంలో జిల్లా సమాఖ్య కార్యదర్శి స్పందన, కోశాధికారి రమ్య, ఓరుగల్లు మహా సమాఖ్య అధ్యక్షులు అరుణ,అదనపు డిఆర్ డిఓ సుదీర్ కుమార్,డీపీఎం లు మూల అనిల్ కుమార్, మగ్రి దాసు, జన్ను ప్రకాష్, శ్రీకాంత్, మండలాల ఏపీఎం లు, జిల్లా సమాఖ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీల నియామకాల్లో పారదర్శకత పాటించాలి



**హసన్ పర్తి అక్టోబర్ 19(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** ఈరోజు భారత రాష్ట్ర సమితి ఆదేశాల మేరకు భారత రాష్ట్ర సమితి హసన్పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ నియామకాల్లో పారదర్శకత పాటించాలని హసన్పర్తి ఎంపీడీవో కు మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత రాష్ట్ర సమితి హసన్పర్తి మండల అధ్యక్షులు బండి రజని కుమార్ మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీల నియామకాల కోసం జీవో నెంబర్ 33 ప్రకారం ప్రతి గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి పారదర్శకంగా అర్హులైన అందరికీ పార్టీలకతీతంగా ఇందిరమ్మ కమిటీల నియామకాలు చేపట్టాలని ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ గారికి ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి 66వ డివిజన్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్, సీనియర్ నాయకులు కందుకూరి చంద్రమోహన్ చాతల్ల వేణుగోపాల్, నద్దునూరి నాగరాజ్ జెట్టి, రాజేందర్, సీతంపేట మాజీ సర్పంచ్ శరత్ ,భగవాన్ రెడ్డి, కొయ్యడ గోపి, ఇల్లందుల గణేష్, మూల దేవేందర్, బిల్లా రఘు, రాజేష్, వెలిసోజ్ రవి, ప్రశాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస ఆటోస్టాండ్ వద్ద మహాఅన్నదానంకార్యక్రమంలోపాల్గొన్న టీపీసీసీ సభ్యులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 18 (మన వార్తా ప్రతినిధి)**
కొత్తగూడెం . విజయదశమి సందర్భంగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ ఆటో ఓనర్స్, డ్రైవర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో నిర్వాహకుల ఆహ్వానం మేరకు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేవి నవరాత్రుల సందర్భంగా పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేసి ఘనంగా పూజలు నిర్వహించి నేడు సుమారు 2 వేల మందికి అన్నదానం ఏర్పాటు చేసిన నిర్వాహక కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. అమ్మ దయ అందరికి ఉండాలని, అంతా మంచే జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, బొబ్బల వెంకట్ యాదవ్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# 10 ఏళ్లుగా కాలుష్యంపై పోరాడుతున్న



**- లిహిర్ ఈ బైక్స్ తో ఉపాధి.. కాలుష్య నివారణ**
**- ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోండి**
**- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి**

పదిహేను సంవత్సరాలుగా కాలుష్యంపై పోరాడుతున్నానని, కాలుష్య నివారణకు పాటుపడే వారికి తన వంతు సహకారం ఉంటుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. లిహిర్ ఈ బైక్స్ కంపెనీ కాలుష్య నివారణతో పాటు యువతకు ఉపాధి పొందేందుకు తోడ్పాటు నిస్తుండటం అభినందనీయమని అన్నారు. హీర్ ఇ బిజ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నెట్వర్క్ లీడర్స్ పానుగంటి సురేందర్ మల్దే మల్లేష్ నేతృత్వంలో ఎలక్ట్రిక్ స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. స్థానిక బి.ఆర్ అంబేద్కర్ కళాభవన్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, లీహిర్ సిఎండి ఎం.డి .అజారుద్దీన్, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు బాదిమి రవిశంకర్ హాజరయ్యారు.యువతకు ఉపాధి , ఉన్నత అవకాశాలు కల్పించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహంతో నిర్వహిస్తున్న తమ కంపెనిలో రూ.15వేలతో స్కూటీ బుక్ చేసుకుని ఇద్దరితో స్కూటీలు బుక్ చేయించడం ద్వారా 6 జతల టార్గెట్ పూర్తి చేసుకున్న వారికి ఒక లక్ష ఐదువేల విలువైన, 3 ఏళ్ల వారంటీ గల ఎలక్ట్రిక్ స్కూటి, 3వేల విలువైన స్మార్ట్ వాచ్ ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లీహిర్ కోర్ టీమ్ సభ్యులు బి.కృష్ణ, సయ్యద్ సమద్, విగ్నేశ్వర శాస్త్రి, ఎస్. కుమార్, బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు చైతన్య చౌహన్ , కుమ్మరి రాజు, మాజీ మార్కెట్ డైరెక్టర్ కొంగలి నాగరాజు, పెద్ది బాలకృష్ణ, హన్మగల్ల వెంకటేష్, గోపాల్ నాయక్, రామాంజనేయులు, లిహిర్ ప్రతినిధులు రవి కుమార్, జి. రాఘవేందర్, షరీఫ్, కేశవులు, బలిజ నాగరాజు, వి .మల్లేష్ వెంకట్, షర్ఫోద్దిన్, మల్దే మహేష్, రఘు, మాడేమోని రాము తదితరులు పాల్గొన్నారు.

## రాష్టస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ లో ఓవరాల్ రన్నర్ అప్ ట్రోఫీని కైవసం చేసుకున్న జోగులాంబ జోన్




**మహబూబ్ నగర్. అక్టోబర్ 19. (మన వార్త ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత మొట్టమొదటి సారిగా నిర్వహించిన పోలీసు డ్యూటీ మీట్ నందు ఓవరాల్ రన్నర్ అప్ ట్రోఫీని కైవసం చేసుకున్న జోగులాంబ జోన్.జోగులాంబ జోన్ నుండి తెలంగాణా రాష్ట్ర పోలీసుల అకాడమి నందు రాష్ట్ర స్థాయి పోలీసు డ్యూటీ మీట్ లో ఓవరాల్ రన్నర్ అప్ ట్రోఫీని అందుకున్న జోనల్ నోడల్ అధికారి రాములు, అదనపు ఎస్పీ మహబూబ్ నగర్, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తరువాత మొట్టమొదటి సారిగా పోలీస్ డ్యూటీ మీట్లో జోగులాంబ జోన్ తరపున పోటీ చేసి ఓవరాల్ రన్నర్ అప్ ట్రోఫీ రావడనికి కృషి చేసిన మహబూబ్ నగర్ పీసీ-1936 శ్రీనివాస్ రెడ్డి మరియు నారాయణపేట జిల్లా %కూాాజ%-3341 చంద్రశేఖర్ గౌడ్ లు ఉత్తమమైన ప్రతిభను ప్రదర్శించి నందున రాండోవ (రన్నర్-అప్) ట్రోఫీ జోగులాంబ జోన్ కి అందినది, శ్రీనివాస రెడ్డి మరియు చంద్రశేఖర్ గౌడ్ విజయం పోలీస్ శాఖలో కృషికి గుర్తింపు కలిగిందని, వారి అంకితభావం మరియు ప్రతిభ ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలుస్తుందని డీఐజీ అన్నారు. ఈ సందర్భంగా, జోగులాంబ జోన్ లో ఉన్న ప్రతి ఒక్కరు సేవల పరంగా తమ అత్యుత్తమ శక్తిని వినియోగించాలని ఆయన సూచించారు.మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్ మరియు నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, ఐపీఎస్ మాట్లాడుతూ జిల్లా లా పేర్లని రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానానికి తెచ్చిన శ్రీనివాస్ రెడ్డి మరియు చంద్రశేఖర్ గౌడ్ లకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మాలల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



**-పోతరాజు ప్రభాకర్**
**హసన్ పర్తి అక్టోబర్ 19(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** మండల కేంద్రంలోని ఎర్రగట్టు గుట్ట వద్ద గల కేఎల్ఎన్ పంక్షన్ హాల్ లో ఈ నెల 20వ తేది ఆదివారం రోజు జరిగే మాలల ఆత్మీయ సమ్మేళనానికి అధిక సంఖ్యలో మహిళలు, యువకులు హాజరై మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని హాసన్ పర్తి మాల కులస్తుల అధ్యక్షుడు పోతరాజు ప్రభాకర్ పిలుపునిచ్చారు. శని వారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పోతరాజు ప్రభాకర్ మాట్లాడుతూ... ఈ నెల 20వ తేదీన జరుగబోయే మాలల ఆత్మీయ సమావేశానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా మాల, మాల ఉపాకులస్తులు మహిళలు, యువకులు, ఉద్యోగస్తులు ఆత్మీయ సమ్మేళనంలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఆవిష్కరణ అర్థవంతమైన మార్పును తెస్తుంది



**హసన్ పర్తి అక్టోబర్ 19(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** ఆవిష్కరణ అర్థవంతమైన మార్పును తెస్తుందని కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి అన్నారు.వరంగల్ కిట్స్ లో ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐ యస్ టి ఈ) వరంగల్ కిట్స్ స్టూడెంట్ విద్యార్థి చాప్టర్, టెక్నికల్ క్లబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్)తో పాటుగా 10 విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన రెండు రోజుల జాతీయ స్థాయి విద్యార్థి సాంకేతిక సింపోజియం యొక్క రీసర్చ్ -24 శనివారం ముగిసింది.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి మాట్లాడుతూ సరిహద్దులు దాటిన ఆవిష్కరణ అనే ఇతివృత్తానికి సంబంధించి రీసర్చ్ -24ను ఉత్తమ రీతిలో నిర్వహించామని తెలిపారు. ఇన్నోవేషన్ ప్రపంచంలో అర్థవంతమైన మార్పును నడిపిస్తోంది అని తెలిపారు. రీసర్చ్ ఫెస్ట్ సందర్భంగా పేపర్ ప్రెజెంటేషన్‌లు అన్ని శాఖలకు సాధారణ కార్యకలాపం గా గోచరిస్తుందని,అంతే కాకుండా ప్రాజెక్ట్ ఎక్స్‌పో, ఇన్నోవిజన్, ట్రెజర్ హంట్, 70 పై చిలుకు సాంకేతిక కార్యక్రమాలను నిర్వహించామని ఆయన తెలిపారు. పరిశ్రమకు సిద్ధంగా ఉన్న ఇంజనీర్లగా తయారు కావడానికి, అంతే కాకుండా అధిక సిటీసి ఉపాధిని సాధించడానికి విద్యార్థులు ఆవిష్కరణ, ఇంక్యుబేషన్, రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఐ 2 ఆర్ ఈ) సంస్కృతి పట్ల మక్కువ కలిగి ఉండాలని, నిరంతర సాధన చేయాలి అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డీన్‌లందరూ, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, డీన్ స్టూడెంట్ ఎఫైర్స్, ప్రోగ్రాం కన్వీనర్ ప్రొఫెసర్. ఎం. శ్రీలత, అసోసియేట్ డీన్, ప్రోగ్రామ్ కో-కన్వీనర్,అసోసియేట్ ప్రొఫెసర్ ఎం. నరసింహారావు, ఐ యస్ టి ఈ కిట్స్ చాప్టర్ ఛైర్మన్ మరియు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, డా. టి. మధుకర్ రెడ్డి, కో-కోఆర్డినేటర్స్, డాక్టర్ ఎస్. సునీల్ ప్రతాప్ రెడ్డి, డా. బి. విజయ్ కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ, పిఆర్ఓ డా.డి. ప్రభాకరా చారి, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు, ఐయస్ టిఈ కిట్స్ విద్యార్థి చాప్టర్ ప్రెసిడెంట్ అభిచరణ్, టెక్నికల్ క్లబ్ విద్యార్థి ప్రధాన కార్యదర్శులు: నిషాత్ సుల్తాన, సిద్దార్థ, 3వేల మంది విద్యార్థులు రెండు రోజుల టెక్ ఫెస్ట్‌లో పాల్గొన్నారు.

## మరుగుదొడ్లు,మూత్ర శాలలు లేక ఇబ్బంది పడుతున్నా విద్యార్థులు

**మంచిర్యాల్ అక్టోబర్ 19 ( మన వార్త ప్రతి నిధి)**
కన్నెపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు లేక కన్నెపల్లి విద్యార్థిని,విద్యార్థులు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు. ఈ సందర్భంగా ఈరోజు విద్యార్థుల తల్లిదండ్రులు మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల్లో ,ఎంపీడీవో,అధికార దృష్టికి వినతిపత్రం రూపంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇప్పటికీ ఐదు నెలల పైన పాఠశాల గడుస్తున్నప్పటికీ గతంలో కట్టిన మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నప్పటికీ వాటిని మరమ్మత్తు చేయలేక అందులో నీరు లేక తీవ్ర దుర్వాసన తోటి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇట్టి పాఠశాల మన ఊరు-మనబడి కింద మంజూరు అయినప్పటికీ అప్పటి కాంట్రాక్టు నిర్లక్ష్య వల్ల ఇలా దాపరిల్లిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాలలో స్కావెంజర్లను ప్రభుత్వం నియమించాలని తల్లిదండ్రులు అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు.తక్షణమే సమస్యలు పరిష్కరించాలని వారు అధికారులకు విన్నవిచ్చుకున్నారు

# దళిత ప్రొఫెసర్‌కు వైస్ చాన్సలర్ గా అవకాశం



**-ఫలించిన దళితుల సుదీర్ఘ నిరీక్షణ..**
**-మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ..**
**శంకరపట్నం,అక్టోబర్ 19(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

ఎట్టకేలకు ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ప్రొఫెసర్ ఎం కుమార్ వైస్ ఛాన్సలర్ గా నియామకం కావడం సంతోషకర పరిణామమని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.శనివారం హైదరాబాద్ లోని సిఎల్పీ కార్యాలయంలో ధర్మపురి ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ఆయవ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. 107 సంవత్సరాల చరిత్రలో దళితులు నోచుకోలేని వీసీ పదవి ఇప్పుడు దక్కిందని,దీంతో దళితుల సుదీర్ఘ నిరీక్షణ ఫలించిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో తొమ్మిది విశ్వవిద్యాలయాలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదంతో ప్రభుత్వం వైస్ చాన్సలర్లను నియమించిందని, అందులో ఓయూ ఇంజినీరింగ్ కాలేజీలో సివిల్ ఇంజినీరింగ్‌లో సీనియర్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఎం.కుమార్ వీసీగా నియామకం కావడం హర్షనీయమని, ఇది దళిత జాతికి దక్కిన గౌరవంగా ఆయన అభివర్ణించారు. సుదీర్ఘ కాలంగా నోచుకోని వీసీ పదవి ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో దక్కడం ముదావహమని ఆయన పేర్కొన్నారు. వీసీగా కుమార్ నియామకానికి ఆమోదం తెలిపిన రాష్ట్ర గవర్నర్ కు,నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బాస్కెట్ బాల్ గేమ్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన నిలుగొండ సాకేత్ గౌడ్



**మేడిపల్లి, అక్టోబర్ 19 , మన వార్త**

అకాడమిక హైట్స్ పబ్లిక్ స్కూల్ బోడుప్పల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగిన 11 వ మెగా కాంపిటీషన్ హర్యానా లో ఘనంగా నిర్వహించిన బాస్కెట్ బాల్, ఇతర పోటీలలో చాంపియన్ షిప్ ట్రోఫీ ని కైవసం చేసుకున్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా బ్యాడ్మెంటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ పద్మ భూషణ్ గ్రహీత విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.నిరంతరం సాధన.తల్లిదండ్రుల సహకారంతో విజయం పొంద వచ్చుని తెలిపారు. చెంగిచెర్ల చిన్న క్రాంతి కాలానికి చెందిన నిలుగొండ సాకేత్ గౌడ్ బాస్కెట్ బాల్ పోటీలలో గోల్డ్ మెడల్ సాందించారు.స్కూల్ యాజమాన్యం ఈ విజయోత్సవాన్ని తలితండ్రుల సమక్షంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి,మేడిపల్లి సీఐ గోవింద్ పాల్గొని క్రీడల్లో పాల్గొన్న గెలుపొందిన సాకేత్ గౌడ్ కు మిగితా విద్యార్థులకు పతకాలను అందజేశారు.అదేవిధంగా విద్యార్థులను అభినందించారు. పాఠశాల చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... విద్యారులు మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని తెలిపారు.

## రైతు ప్రభుత్వం అని చెప్పి వంచించి రైతుల గొంతు కోసిన ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వం



**ములుగు అక్టోబర్ 19,( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా ములుగు మండలం ములుగు లో జుబైర్ పాషా-మీడియా సమావేశం నిర్వహించిరు అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ను ఇవ్వదని కెసిఆర్ ముందునుండి హెచ్చరిస్తున్నారు ఈ రోజు అదే నిజమైందని జుబైర్ పాషా అన్నారు.పంట వేసిన రైతుకే రైతు భరోసా ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించినట్టుగా మంత్రి తుమ్మల కీలక ప్రకటన చేసి, రైతులను నమ్మించి గొంతు కోసిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు.రైతు భరోసా కోసం ఎదురుచూసి ఎదురుచూసి కళ్ళు కాయలు కాచిన రైతులు పంటలు కోతలు కోసి కల్లాలకు వద్దకు వడ్లు తీసుకెళ్లే సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రెస్ మీట్ పెట్టి రైతు భరోసా ఈ పంటకు ఇవ్వలేమని వచ్చే పంటకు చూస్తామని ఇంత దారుణంగా రైతుల నమ్మించి గొంతు కోశారని జుబైర్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మూడు పంటలకు ఒక పంటకు రైతు బంధు కేసిఆర్ గారే ఇచ్చిందే ఇచ్చి మీగత రెండు పంటలకు ఎగబెట్టింది ఈ రేవంత్ సర్కార్ అని అన్నారు.ఆనాడు పెద్ద పెద్ద మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి రైతులకు ఏం సమాధానం చెప్పు.. కాంగ్రెస్ ప్రభుత్వం వేస్తే 10 వేలు కాదు రైతు భరోసా కింద 15 వేలు ఇస్తాం, కౌలు రైతులకు, రైతు కూలీలకు ఇస్తాం అని కాంగ్రెస్ ప్రభుత్వం వంచించి మోసం చేసిందని, ఈరోజు వాళ్ళ నిజస్వరూపం బయటపడిందని రైతులు తీసుకున్న రుణమాఫీ ఏక కాలంలో చేస్తమంటిరి అనేక వాయిదాలు పెడితిరి, రైతు భరోసా అందరికీ ఇస్తామని ఇప్పుడు చేతులెత్తేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం..!ఇప్పటికైనా రైతు లోకం ఆలోచించాలి, ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొంతు విప్పాలి ఎందుకంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క కార్యక్రమాన్ని అమలు చేయకుండా మాయమాటలు దొంగ మాటలు చెప్పి తప్పించుకుంటూ రోజుకొక్క మాట, పూటకొక్క మాట చెబుతున్న ముఖ్యమంత్రి గా ఆయన్నే చూస్తున్నారన్నారు.

# భూమి అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన తహసిల్దార్ అరెస్ట్




**వేములవాడ అక్టోబర్ 19 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ.చందుర్తి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన సలేంద్ర మల్లేశం కు చెందిన భూమి సర్వే నం 104, 105/అ, 105/అ/అ, 105/ఉ/అ, 105/ఊ నందు బాధితునికి సంబందించిన వ్యవసాయ భూమిని తనకు తెలియకుండా అదే గ్రామానికి చెందిన సలేంద్ర లక్ష్మి %ు/శీ% గంగయ్య, సలేంద్ర వేణు %ం/శీ% గంగయ్య కు తహశీల్దార్ ధర్పల్లి నరేష్ సహాయం తో ఫిర్యాదుదారుని భూమిని నిందితులు బోయినపల్లి మండలం అనంతపల్లి కి సంబందించిన రిజిష్టర్ డాక్యుమెంట్ ను చందుర్తి మండలములోని ఆనంతపల్లి గ్రామంలోని బాధితుడి భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని నకిలీ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ ద్వారా 25.07.2024న చందుర్తి గ్రామీణ బ్యాంకు లో రుణం కూడా తీసుకున్నారని సలింద్ర మల్లేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కేసు విచారణలో భాగంగా తాసిల్దార్ నరేష్ చందుర్తి నందు విధులు నిర్వహిస్తున్న సమయం లో చందుర్తి మండలం లోని అనంతపల్లి గ్రామంలో యొక్క పేరు మీద ఉన్న భూమిలో ధరణి పోర్టల్ లో తప్పుడు డాక్యుమెంట్లు అప్లోడ్ చేసి బాధితుని పేరు మీద ఉన్న వ్యవసాయ భూమిని నిందితుల సలేంద్ర వేణు మరో ఐదుగురి ప్రోత్భలంతో దురుద్దేశంతో పట్టా మార్పిడి చేశాడని ధరణి పోర్టల్ నుండి బ్యాక్ అండ్ డాటా తీసుకొని చూడగా సదరు ఎమ్మార్వో నరేష్ ఫేక్ డాక్యుమెంట్స్ అప్లోడ్ చేసి వారికి సహకరించాడని నేరం రుజువు కావడంతో తాసిల్దార్ నరేష్ ను అరెస్టు చేసి వేములవాడ కోర్టులో హాజరపరచడం జరిగిందని సిఐ తెలిపారు, ఒకరి పేరుపై గల వ్యవసాయ భూమిని మరొకరికి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలియడంతో తాసిల్దార్ నరేష్ ను అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు, తహసిల్దార్ నరేష్ బాధితులు ఎవరైనా ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయవచ్చని చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

# తెలంగాణ ప్రజలను నమ్మించి మోసం చేసిన రేవంత్ సర్కార్



**– కడ్తాల్ బీఆర్ఎస్ పార్టీలిఅక్టోబర్ 19 మనవార్త ప్రతినిధి**

రేవంత్ సర్కార్ తెలంగాణ ప్రజలను నమ్మించి నట్టేట ముంచిందని కడ్తాల్ బీఆర్ఎస్ మండల పార్టీ ఆరోపించింది. కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కంబాలపల్లి పరమేష్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నాయకులు రేవంత్ సర్కార్ పై విరుచుకుపడ్డారు. ఎలక్షన్ల ముందు అధికారంలోకి రావడంకోసం అమలుకానీ హామీలను ప్రకటించి, తెలంగాణ ప్రజలను మోసం చేయాలని ఉద్దేశంతోనే మోసపూరిత రాజకీయాలకు తెరలేపి రేవంత్ అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతుల నడ్డి విరిచే కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చి దాదాపు సంవత్సరం గడుస్తున్న రైతుబంధు వేయకుండా ఆ పథకానికి మంగళం పాడే కార్యక్రమం చేస్తుందని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ఒక్క హామీని కూడా సరిగా నెరవేర్చలేదని అన్నారు. అనుభవం లేని గుంపు మేస్త్రి కి అధికారం ఇస్తే తెలంగాణ ప్రజలను ఆగమాగం చేస్తున్నారని మండిపడ్డారు. హామీలు అమలు చేయని రేవంత్ సర్కార్ పై త్వరలోనే భారీ ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ రైతు కోఆర్డినేటర్ వీరయ్య డైరెక్టర్లు సేవ్య నాయక్ వెంకటేష్ మాజీ ఎంపీటీసీలు ప్రియా రమేష్ మంజుల చంద్రమౌళి మాజీ సర్పంచులు లోకేష్ నాయక్ హరిచంద్ నాయక్ నరసింహ గౌడ్ సులోచన సాయిలు రైతు సమితి సభ్యులు నరసింహ బాలకృష్ణ గ్రామ కమిటీ అధ్యక్షులు రామకృష్ణ పాండు యాదయ్య మహేష్ నాయకులు గంప శీను పంతు లింగం రమేష్ మహేష్ పొట్టి శీను పవన్ గోపాల్ లక్ష్మయ్య నరేష్ యాదయ్య శ్రీను రాజు కృష్ణ లక్ష్మయ్య నరసింహ వినోద్ సాబీర్ మహేష్ శ్రీకాంత్ అంజి ప్రేమ్ శ్రీను ప్రశాంత్ భీమ్లాల్ గణేష్ పాండు చందర్ మహేష్ వెంకటేష్ సూర్య భాస్కర్ సాయిదేవుల జిడిఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ శ్రీకాంత్ గోపాల్ కృష్ణ మల్లేష్ రాజు సైదులు జగన్ సాయిలు కుమార్ శంకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరుకొండ మండలంలో ఏరులైపాడుతున్న మద్యం



**-సిండికేట్.బెల్ట్ షాపులు అక్రమ దందాలు**
**అక్టోబర్ 19 మన వార్త ప్రత్యేక కథనం**

ఉరుకొండ మండలం లో మద్యం ఏరులై పారుతోంది.మద్యం విక్రయాల లక్ష్యంగాతాగునీటి నల్ల లాగా కాలనీల్లో పదుల కొద్దీ బెల్టు షాపులు. ట్రాలీలో మద్యం సరఫరా చేస్తున్న యజమానులుఊరుకొండ మండలంలోని మద్యం ఏరులై పారుతోంది. మద్యం విక్రయాల లక్ష్యంగా గ్రామాలలో బెల్ట్ షాపులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. వైన్ షాప్ యజమానులు విక్రయాల టార్గెట్లను అధిగమించేందుకు బెల్టుషాపులను ప్రోత్సహిస్తున్నారు. పట్టణంలో వందలాది బెల్టుషాపులు కనీవినీ ఎరుగని రీతిలో కాలనీలో వెలిశాయి.దీంతో కాలనీలు మత్తులో జోగుతున్న అన్న విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.ఆబ్కారీ అధికారులు మద్యం షాపుల యజమానులు కుమ్మక్కై అధికారులకు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడం లేదని సమాచారం ఇచ్చిన పట్టించుకోవడం లేదని ప్రజలు అంటున్నారు.ఊరుకొండ మండలంలో జోరుగా బెల్టుషాపుల దందాను సాగిస్తున్నారని విమర్శలు లేకపోలేదు.ఊరుకొండ మండలంలో మద్యం వ్యాపారం జోరుగా సాగేందుకు వైన్ షాప్ ఓనర్లు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు. బెల్టుషాపులను ఆదాయ వనరుగా చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇందులో ఎక్సైజ్ అధికారులు మిన్నక ఉండడంతో మద్యం షాపు ఓనర్ లకు పట్టపగ్గాలు లేకుండా పోయాయి. పట్టణంలో మద్యం షాపులకు లింకుగా బెల్టుషాపులను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో మునుపెన్నడూ లేని విధంగా మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా పట్టణంలో బెల్టు షాపుల దందా యదేచ్ఛగా సాగుతోంది.ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న బెల్టుషాపులను నిర్మూలించాల్సిన అధికారుల చోద్యంపై అనుమానాలువ్యక్తమవుతున్నాయిమండలంలో ఆయా గ్రామాలలో అక్రమంగా వెలసిన బెల్ట్ షాపులు పచ్చని సంసారాల్లో నిప్పులు పోస్తున్నాయి. ప్రశాంతంగా ఉన్న కుటుంబాల్లో బెల్టు షాపులు అశాంతిని రేపుతున్నాయి. అందుబాటులో బెల్ట్ షాపులు ఉండడంతో మద్యానికి బానిసవుతున్నారు. దీంతో కుటుంబాల్లో గొడవలు, కలతలు నిత్యకృత్యమయ్యాయి.. వీధుల్లోనే బెల్టు షాపులు మద్యాన్ని కుమ్మరిస్తున్నాయి. మద్యం కళ్ళముందే అందుబాటులోకి రావడంతో పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అందరూ మద్యానికి బానిస అవుతున్నారు. అంతేకాకుండా బెల్టు షాపు ఓనర్లు మద్యం విక్రయాలను తమ ఇష్టానుసారంగా సాగిస్తున్నారు. రాత్రిళ్లు మద్యం విక్రయాలను అధిక ధరలకు అమ్ముతున్నారు.



## వేములవాడ రాజన్న ఆలయ నిత్య అన్నదాన సత్రానికి 56,000 రూపాయలు విరాళం..



**వేములవాడ, అక్టోబర్ 19 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

రాజన్న భక్తుల సౌకర్యం కొరకు ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన సత్రం నాకు వేములవాడ వాస్తవ్యులు ఆర్.ఆలేఖ్య తనకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన సందర్భంగా మొదటి నెల వేతన రూ 56.000 ల చెక్కును ఆలయ ఈఓ కె .వినోద్ రెడ్డి కి శనివారం ఈఓ కార్యాలయం లో అందజేశారు..ఈ కార్యక్రమంలో ఆలేఖ్య తన భర్త ఆశిష్ కుమార్ తో పాటుగా తల్లితండ్రులు ఉన్నారు.

# వీసీల నియామకాల్లో గిరిజన ప్రొఫెసర్లకు తీవ్ర అన్యాయం



**– డాక్టర్ కరాటే రాజు నాయాక్.**
**తెలంగాణ స్టేట్ ఇన్చార్జి భాస్కర్ చారి,అక్టోబర్19,(మనవార్త)**

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలకు ప్రకటించిన వీసీల నియామకాల్లో గిరిజన ప్రొఫెసర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని కరాటే రాజు నాయక్ తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ముందు పాత్రికేయు సమావేశంలో డాక్టర్ కరాటే రాజు నాయక్ మాట్లాడుతూ ఎలాంటి అనుబంధ కళాశాలలు లేని ప్రభుత్వ గుర్తింపు కూడా సరిగా లేని మహిళ యూనివర్సిటీకి గొప్ప ప్రతిభ ఉన్న గిరిజన మహిళ ప్రొఫెసర్ అయిన ప్రొఫెసర్ సూర్యదనున్జాయ్ కి ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ఇవ్వడమంటే గిరిజన మహిళ ప్రొఫెసర్ ని అవమానించడమే అవుతుంది అని కరాటే రాజు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. అదేకాక రాష్ట్రంలో 9 యూనివర్సిటీలకు వీసీ లకు గాను ఒక్క గిరిజన ప్రొఫెసర్ ని కూడా వీసీగా నియమించకపోవడం సిగ్గు చేటు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గిరిజనులకు ముఖ్యంగా బంజారా ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నాడని అందుకు ఉదాహరణలు విద్య కమిషన్ లో ఒక్క బంజారా ప్రొఫెసర్ కి కానీ విద్యావంతులకు ఇవ్వకపోవడం అలాగే ఎడ్యుకేషన్ అడ్వైసరి కమీటీలో మరియు హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ లో కూడా ఒక్క గిరిజన మేధావులకు ఇవ్వకపోవడం గిరిజనులకు అవమానించడమే అవుతుందని కరాటే రాజు నాయక్ తెలిపారు. ప్రతి తండా కదిలి గిరిజన ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వేసి ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డిని చేసి అధికారం ఇస్తే10 నెలలుగా 12 శాతం ఉన్న గిరిజనులకు గిరిజన శాఖాకు గిరిజన మంత్రి లేకపోవడంతోనే ఇది గిరిజన వ్యతిరేక ప్రభుత్వం అని తెలుస్తుంది. గిరిజన శాఖకు బంజారా మంత్రిని చేయకపోతే రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుండి దింపుడు ఖాయమని కరాటే రాజు నాయక్ హెచ్చరించారు.